

గడ్కోల్ గ్రామంలో గణేశుడి శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు.. జీకే తండాలో నృత్యాలు చేస్తున్న మహిళలు


వినాయక్‌నగర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


నగరంలోని కోటగల్లీలో..

గంగమ్మ ఒడికి గణనాథుడు


మంచిప్పలో వినాయకుడిని ఎడ్లబండిపై తీసుకెళ్తున్న భక్తులు


సిర్నాపల్లి గ్రామంలో పల్లకీలో..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం వినాయక విగ్రహాల నిమజ్జనం వైభవంగా కొనసాగుతోంది. పలు మండలాలు, గ్రామాల్లో ఆదివారం ప్రారంభమైన గణేశుల నిమజ్జన శోభాయాత్ర సోమవారం రాత్రి వరకు కొనసాగింది. శోభాయాత్రలో భక్తుల నృత్యాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విగ్రహాలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. అలాగే పలు గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదానలు నిర్వహించారు. నగరంలో మంగళవారం నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నారు. వినాయక్ నగర్‌లోని అశోక టవర్స్ అపార్ట్‌మెంట్‌లో గణేష్ ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు హరిప్రసాద్, సెక్రటరీ వివేకానంద్, సిలివేరి నాగమణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రియదర్శిని మహిళ కన్జూమర్స్ అసోసియేషన్ సేవలను కొనియాడారు. అంతకుముందు గణేష్ ఉత్సవాల్లో భాగంగా అశోక టవర్స్‌లో మహిళలకు, పురుషులకు, పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పద్మ, శారద, లక్ష్మీ, వసుధ, రాణి, సరిత, సుకృతి,అనుశ, వసంత,మమత, గంగోత్రి, నందన ఉన్నారు.


జక్రాన్‌పల్లిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు


ధర్పల్లి మండల కేంద్రంలో..


గడ్కోల్ గ్రామంలో..


నగరంలో నృత్యం చేస్తున్న చిన్నారులు


నిజామాబాద్‌లో..


దుబ్బాకలో అన్నదానం నిర్వహిస్తున్న యువకులు..


నిజామాబాద్ నగరంలో..


బాసర గోదావరి వద్ద పూజలు చేస్తున్న యువకులు..



అశోక టవర్స్‌లో మాట్లాడుతున్న ప్రియదర్శిని కన్జూమర్ అసోసియేషన్ ప్రతినిధి.. ఆటలపోటీల్లో పాల్గొన్న మహిళలు

క్లుప్తంగా

సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినమే



నిజామాబాద్ సిటీ: సెప్టెంబర్ 17ను ఖచ్చితంగా తెలంగాణ విద్రోహ దినంగా పాటించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్‌కార్యదర్శి వెంకన్న పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కోటగల్లి శ్రామిక్‌భవన్‌లో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..1948 సెప్టెంబబర్ 17న కేంద్ర ప్రభుత్వం మిలటరీ యాక్షన్‌తో తెలంగాణలో వేలాదిమంది కమ్యూనిస్టులను, గెరిల్లా పోరాటం జరిపినవారిని నిర్దాక్షిణ్యంగా చంపివేసిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి, ప్రజల విజయాలకు విద్రోహం జరిగిన రోజు సెప్టెంబర్17ను ఖచ్చితంగా విద్రోహం జరిగిన రోజుగా గుర్తించాలని ప్రజలను కోరుతున్నామన్నారు. సీపీఎం నగర కార్యదర్శి ముష్క సుధాకర్, సాయాగౌడ్, రవీందర్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఓబన్న స్ఫూర్తితో ఉద్యమించాలి



నిజామాబాద్ సిటీ: స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న స్ఫూర్తితో వడ్డెరలు ఉద్యమించాలని నాయకులు దండి వెంకట్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్ మహనీయుల పార్కులో సోమవారం ఒడ్డె ఓబన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం దండి వెంకట్ మాట్లాడుతూ.. వడ్డెరలు ఐక్యంగా ఉద్యమించి న్యాయమైన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు గొడ్డల శ్రీనివాస్, బత్తుల శంకర్, రాములు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆలోచనలతో ముందుకు వెళ్లాలి



నిజామాబాద్‌అర్బన్: ప్రతిఒక్కరూ మహనీయుల ఆలోచనలతో ముందుకు వెళ్లాలని నిజామాబాద్ మండల ఎంఈవో సేవ్ల అన్నారు. నగరంలోని దీపక్‌గార్డెన్‌లో సోమవారం ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా ఆవిర్భావ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈవో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రముఖ సామాజిక వేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ఆశోక్, సుధాకర్, రమేష్, సాయినాథ్, స్వప్న,నవ్య పాల్గొన్నారు.

హ్యుందాయ్ కారు ఆవిష్కరణ



నిజామాబాద్ రూరల్: నగరంలోని ప్రకాష్ హ్యుందాయ్ షోరూంలో సోమవారం షోరూం ఎండీ నల్ల దినేష్‌రెడ్డి హ్యుందాయ్ సరికొత్త అల్కజార్ కారును విడుదల చేశారు. ఎండీ మాట్లాడుతూ.. కారు మోడళ్లలో 1.5 లీటర్ల టర్బో జీడీఐ పెట్రోల్ వేరియెంట్ ప్రారంభ ధర రూ. 14.99లక్షలు (ఎక్స్ షోరూం ఢిల్లీ) కాగా, డీజిల్ వేరియెంట్ ప్రారంభ ధర రూ. 15.99లక్షలు (ఎక్స్ షోరూం ఢిల్లీ) ఉన్నట్లు తెలిపారు. మొత్తం ఏడు సరికొత్త ఆకర్షణీయమైన రంగులలో కార్లు లభ్యమవుతుందన్నారు. మేనేజర్ వినోద్, నితిన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని డివిజన్ విద్యుత్ కార్యాలయంలో సోమవారం ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగులు భోజన సమయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెరిట్ కం రోస్టర్ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర విద్యుత్ సంస్థలు ఏకపక్షంగా ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. ఏకపక్షంగా ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేసి ఇటీవల కల్పించిన అడ్‌హక్ ప్రమోషన్లను రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో సోమవారం 'బుద్ధం శరణం గచ్ఛామి' అనే భవ్య నాటిక ఆహ్వాన పత్రాలను ధర్మ సమాజ్ పార్టీ ప్రతినిధులు ఆవిష్కరించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఈనెల 21న బాల్కొండలో నిర్వహించనున్న 'బుద్ధం శరణం గచ్ఛామి' అనే భవ్య నాటికను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు గద్దం హరీష్‌గౌడ్, అంగుళి, మమత, శివశక్తి, ఉమేష్, భోజన్న, బాలరాజు, గోవర్ధన్ పాల్గొన్నారు.

సమాజానికి సాహితీ సేవలు ఉపయోగకరం


నటేశ్వర శర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న వక్తలు, కవులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): బ్రహ్మ శ్రీ అయాచితం నటేశ్వరశర్మ సాహితీ సేవలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, వారి అడుగుజాడల్లో కవులు నడవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. నగరశివారులోని బోర్గాం(పి)లోగల లక్ష్మీ గణపతి మహా ఆలయం హాల్‌లో సోమవారం మల్లినాథ శ్రీ కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నటేశ్వర శర్మ సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు నటేశ్వరశర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. నటేశ్వరశర్మ సాహితీ సేవలను కొనియాడారు. అమరుకుల చక్రవర్తి, వెంకట కవి, బ్రహ్మర్షి అరుణ్‌కుమార్ శర్మ, మల్లినాథ సూరి కళా పీఠం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పేరం సంధ్యారాణి, సాయిలు టేకుర్ల, ప్రముఖ కవులు కాసర్ల నరేష్‌రావు, టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బట్టు కష్టారెడ్డి, రుద్రంగి ప్రవీణ్‌కుమార్, కళాపీఠం సభ్యులు సూక్తి సత్యం, విజయలక్ష్మీ, అరుణ్, అరుంధతి, సత్యనారాయణ, రవీందర్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి


ధన్‌పాల్ సూర్యనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి అధికారికంగా నిర్వహించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధిస్తే, తెలంగాణ–హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం నిరంకుశ నిర్బంధంలో ఉందని గుర్తుచేశారు. అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభబాయ్ పటేల్ ఆపరేషన్ పోలో నిర్వహించి తెలంగాణకు స్వేచ్ఛావాయువును అందించారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎంఐఎం నాయకులకు భయపడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఒక వర్గం దగ్గర తాకట్టు పెడితే ఊరుకోబోమని హెచ్చరించారు. తెలంగాణ అమరుల ఆత్మలు శాంతించే విధంగా సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవాన్ని రేవంత్‌రెడ్డి అధికారికంగా నిర్వహించాలని డిమాండ్‌చేశారు.

ముప్కాల్‌లో ఈజీఎస్ ప్రజావేదిక

బాల్కొండ: ముప్కాల్‌లో సోమవారం మూడవ విడత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈసందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల వివరాలను అధికారులు చదివి వినిపించారు. విధుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. డీఆర్‌డీఏ సాయన్న మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు పునరావృత్తం కాకుండ చూడాలన్నారు. ప్రజలు లేకుండానే ప్రజావేదికను నిర్వహించి అధికారులు చేతులు దులుపుకున్నారని పలువురు ఆరోపించారు. జిల్లా విజిలెన్స్ అధికారి నారాయణ, ఎంపీడీవో ముజా ఫీర్, ఏపీవోలు శకుంతల, ఇందిరా, సుశీల పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని టీఎన్జీవోఎస్ భవనంలో సోమవారం జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఆశ్రఫ్ అలీ, జిల్లా అధ్యక్షుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా భూపేందర్, కోశాధికారిగా ప్రసాద్, మహిళ అధ్యక్షురాలిగా గంగమణి, మహిళ కార్యదర్శిగా స్వప్న, హేమలత, మహిళ ఉపాధ్యక్షురాలిగా సుజాత, స్వర్ణకుమారి ఎన్నికయ్యారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన ప్రసాదం స్వీకరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గల నాగేలింగేశ్వర శివాలయంలో ఆర్మూర్ అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకుతీర్థప్రసాదాలనుఅందజేశారు.

సంక్షిప్తం

ఎస్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన తెయూ నాయకులు



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్ర ఎస్‌ఎస్‌యూఐ అధ్యక్షుడిగా ఎన్నికైన యడవల్లి వెంకటస్వామిని సోమవారం హైదరాబాద్‌లో తెయూ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, సత్కరించారు. కొమిర శ్రీశైలం, హరిలత, రాజేందర్, శ్రీకాంత్ ఉన్నారు.

పీసీసీ అధ్యక్షుడికి సన్మానం



నిజామాబాద్‌నాగారం: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సోమవారం హైదరాబాద్‌లో మాజీ ఎన్‌ఎస్‌ఐ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, సత్కరించారు. నాయకులు ఎడ్ల నాగరాజు, జీవీ రామకృష్ణ, శంకర్‌నాయక్, రాజేంధర్‌రెడ్డి, రాంభూపాల్, హరిబాబు, మనోహర్, చింటు, రామకృష్ణ పాల్గొన్నారు.

నిశిత కళాశాలలో జాబ్‌మేళా

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నిశిత డిగ్రీ కళాశాలలో సోమవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఇందులో 220 మంది విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్ష రాయగా 47 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఓ ప్రయివేట్ కంపెనీ వీరిని ఎంపిక చేసింది. కళాశాల చైర్మన్ నిఖిల్, కోఆర్డినేటర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ కోసం పోరాడుతాం

నిజామాబాద్‌అర్బన్: ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం కోసం పోరాడుతామని పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షుడు అంకం నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన నూతన పెన్షన్ విధానంను రద్దుచేయలన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు.

సమస్యల పరిష్కారం కోసం కృషి



జక్రాన్‌పల్లి: జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గంట అశోక్ అన్నారు. మండలంలోని చింతలూర్ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు గంట అశోక్ ఇటీవల పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ.. తనను గెలిపించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

షబ్బీర్ అలీని కలిసిన నాయకులు



ఖలీల్‌వాడి: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొనేందుకు ఆదిలాబాద్‌కు బయలుదేరారు. మార్గమధ్యలో సోమవారం రాత్రి డిచ్‌పల్లిలో స్థానిక నాయకులు ఆయనను కలిశారు. ఈసందర్భంగా షబ్బీర్ పలు అంశాలపై మాట్లాడి సూచనలు చేశారు. నాయకులు నరాల రత్నాకర్, రఘు, బెన్నీ, రాజు, రెడ్డి, సంతోష్, శ్రవణ్, సుశాంత్ ఉన్నారు.

ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు


డిచ్‌పల్లి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు


నిజామాబాద్ నగరంలో..

డిచ్‌పల్లి/నిజామాబాద్ రూరల్:నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం మిలాద్–ఉన్–నబీ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు డిచ్‌పల్లి మండల కేంద్రంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు వారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత గురువులు మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త జననం ప్రపంచ శాంతికి ప్రతీక అని పేర్కొన్నారు. ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,100	వెండి (కిలో)	91,500
22 క్యారెట్స్	69,282		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	15	30
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
జిర్నికాయ	120	150	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	80	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	90	140	కరివేపాకు	40	60
మెంతికూర	90	140	చామగడ్డ	40	60
కొత్తిమీర	150	200	గోరుచిక్కుడు	30	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సరిపోదా శనివారం - 1.15,7.15 ఉత్సవం(తెలుగు)- 4.20 35 చిన్నకథ(తెలుగు)-10.30
స్క్రీన్-2	భలే ఉన్నాడే -10.30,7.25 మత్తు వదలరా(తెలుగు)-1.30 ఎ.ఆర్.ఎం.3డీ(తెలుగు)-4.20 10.20
స్క్రీన్-3	35 చిన్నకథ - 10.50,1.50,7.30 మత్తు వదలరా-2(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ప్రేమికుడు(తెలుగు)-10.00 మత్తు వదలరా-2-1.30,7.45, 10.45 స్త్రీ(హిందీ)-4.30
స్క్రీన్-2	ఎ.ఆర్ఎం.3డీ(తెలుగు)-12.15, 7.00 సరిపోదా శనివారం -3.25,10.10
స్క్రీన్-3	భలే ఉన్నాడే(తెలుగు)-10.25,7.30 చిన్నకథ కాదు(తెలుగు)-1.25,10.30 మత్తు వదలరా-2(తెలుగు)-4.30
స్క్రీన్ -4	ఉత్సవం(తెలుగు)-11.00,7.15 తుంబడ్(తెలుగు)-2.00 కళింగ(తెలుగు)-4.40
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తువదలరా–2 (తెలుగు)
నటరాజ్	భలే ఉన్నాడే (తెలుగు)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



ఆర్మూర్‌టౌన్: మహిళలు వ్యాపారాల్లో అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సోమవారం జర్నలిస్టు కాలనీ సమాఖ్య, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా లావణ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఆర్మూర్‌లో ఈ క్యాంటిన్ ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే ఇతర ప్రభుత్వ కార్యాలయల్లో ఇటువంటి క్యాంటీన్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. కౌన్సిలర్లు ఆకుల రాజు, జీవీ నర్సింహారెడ్డి, ఫ యాజ్, శాలప్రసాద్, సానిటరి ఎస్సై గజనాండ్, శేఖర్, ఉదయ్‌శ్రీ, రాజలింగం పాల్గొన్నారు.